యువ దర్శకుడికి గ్రీన్‌సిగ్నల్?

ఈ మధ్యకాలంలో హ్యాట్రిక్ హిట్స్ కొట్టిన హీరో అంటే బాల కృష్ణ మాత్రమే. కె.ఎస్.రవీంద్ర దర్శకత్వంలో సితార ఎంటర్టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'ఎన్‌బీకే 109'చిత్రంతో డబుల్ హ్యాట్రిక్‌కి రెడీ అయ్యారు బాలయ్య. దుల్కర్ సల్మాన్, బాబీడియోల్, గౌతమ్ వాసుదేవ మీనన్.. ఇలా ఆసక్తికరమైన ప్యాడింగ్‌తో రూపొందుతోన్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. దసరా కానుకగా ఈ చిత్రం విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. ఇదిలావుండగా, ఈ సినిమా తర్వాత బాలయ్య 'అఖండ-2' చేస్తారని చాలామంది అనుకున్నారు. అయితే.. తాజా అప్‌డేట్ అందుకు భిన్నంగా ఉంది. 'శ్యాంసింగరాయ్' దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఇటీవలే బాలయ్యకు ఓ కథ వినిపించారట. ఆ కథ నచ్చడంతో నెక్ట్స్ ఈ ప్రాజెక్ట్‌నే పట్టాలెక్కించాలని బాలయ్య ఫిక్స్ అయ్యారని టాక్. ఓ వైపు బోయపాటి 'అఖండ-2' స్క్రిప్ట్ వర్క్ కూడా చివరి దశకు చేరుకుందని తెలుస్తున్నది. మరి బాలయ్య ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తాడో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాలి.

అలాంటివాళ్లను చూస్తే అసహ్యం

హీరో, విలన్ కొట్టుకొని కమెడీయన్‌ని చంపేసినట్టు తయారైంది పాపం త్రిష పరిస్థితి. ఇద్దరు రాజకీయనాయకుల మధ్య తలెత్తిన వివాదం అనవసరంగా త్రిష మెడకు చుట్టుకుంది. వివరాల్లోకెళ్తే.. తమిళనాడు ఏఐఏడీఎంకే పార్టీ నాయకుడు ఏవీ రాజుకీ, అన్నాడీఎంకే పార్టీ ఎమ్మెల్యే జి.వెంకటాచలానికీ మధ్య ఎందుకు వివాదం మొదలైందో తెలీదుగానీ, మీడియాతో వెంకటాచలాన్ని ఉద్దేశించి ఏవీ రాజు మాట్లాడుతూ, ఆయన్ను విమర్శిస్తూ.. మధ్యలో హీరోయిన్ త్రిష టాపిక్ తెచ్చాడు. ఆమె వ్యక్తిగత జీవితం పైన కూడా కామెట్లు చేశారు. ఈ వీడియో నెట్టింట విపరీతంగా వైరల్ అయ్యింది. దీంతో త్రిషకు చిర్రెత్తుకొచ్చింది. 'అటెన్షన్‌కోసం తాపత్రయపడే దిగజారుడు మనస్తత్వంగల వాళ్లను చూస్తే నాకు అసహ్యం. నా ఓపిక కూడా నశించింది. ఇక క్షమించను.. ఇకపై వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా లీగల్ డిపార్ట్‌మెంట్ నుంచే సమాధానం వస్తుంది.' అంటూ తన వ్యక్తిగత సామాజిక మాధ్యమం ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్ట్ చేసింది త్రిష.

గుండెల నిండా దేశభక్తిని నింపే సినిమా

'ప్రేక్షకులు పెట్టే ప్రతి పైసాకి న్యాయం చేయాలనే సంకల్పంతోనే సినిమాలు చేస్తుంటాను. సినిమా సినిమాకూ ప్రేక్షకులకు కొత్త అనుభూతుల్ని పంచుకుంటూ వెళ్లడం నటుడిగా నా ధర్మం. ఆ పాషన్‌తో చేసిన సినిమానే 'ఆపరేషన్ వాలెంటైన్' ' అన్నారు హీరో వరుణ్‌తేజ్. ఆయన కథానాయకుడిగా మానుషి చిల్లర్ హీరోయిన్‌గా రూపొందిన ఏరియల్ వార్ డ్రామా 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తి ప్రతాప్‌సింగ్ హడా దర్శకుడు. సందీప్ ముద్దా నిర్మాత. మార్చి 1న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వరుణ్‌తేజ్ మాట్లాడుతూ 'తెలుగులో వస్తున్న తొలి ఏరియల్ ఫిల్మ్ 'ఆపరేషన్ వాలెంటైన్'. ప్రేక్షకులు కుర్చీల అంచున కూర్చుని, రోమాంచితమైన అనుభూతిని పొందే ఉత్కంఠభరితమైన సన్నివేశాలు ఇందులో చాలా ఉన్నాయి. గుండెల నిండా దేశభక్తిని నింపే సినిమా ఇది. జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ధైర్యసాహసాలని మీ ముందుకు తీసుకురావడానికి మేం చేస్తున్న చిన్న ప్రయత్నం 'ఆపరేషన్ వాలెంటైన్' అని పేర్కొన్నారు . తన కెరీర్‌కి 'ఆపరేషన్ వాలెంటైన్' చాలా ప్రత్యేకమైన సినిమా అని మానుషి చిల్లర్ అన్నారు. యాక్షన్, డ్రామా, ఫన్, ఎమోషన్ అన్నీ కథలో ఉంటాయని, టీం అందరం ప్రాణం పెట్టి పనిచేశామని దర్శకుడు తెలిపారు.

'ముఖ్య గమనిక' ప్రీరిలీజ్ వేడుక దృశ్యం

వినోదాల మేళవింపుగా 'ముఖ్యగమనిక'

ప్రేమ, సస్పెన్స్, వినోదం మేళవింపుగా రూపొందిన చిత్రం 'ముఖ్యగమనిక'. విరాన్ ముత్తంశెట్టి, లావణ్య జంటగా నటించారు. వేణు మురళీధర్ దర్శకుడు. రాజశేఖర్, సాయికృష్ణ నిర్మాతలు. ఈ నెల 23న విడుదల కానున్న ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. యువ హీరో విశ్వక్‌సేన్ అతిథిగా విచ్చేసి యూనిట్‌సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. 'మా హీరో విరాన్ సమయపాలన గల వ్యక్తి. హీరోయిన్ లావణ్య కూడా చాలా బాగా నటించింది. సాంకేతికనిపుణులంతా మనసుపెట్టి పనిచేశారు' అని దర్శకుడు చెప్పారు. ప్రేక్షకులకు నచ్చే అన్ని ఎలిమెంట్స్ ఈ కథలో ఉన్నాయని, యూనిట్ మొత్తం ఒక కుటుంబంలా సపోర్ట్ చేశారని హీరోయిన్ అన్నారు. సాంకేతికంగా ఈ సినిమా నెక్ట్స్ లెవల్లో ఉంటుందని హీరో తెలిపారు. అర్యన్, చిత్రం భాష ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ, డైరెక్షన్: వేణు మురళీధర్.వి., సంగీతం: కిరణ్ వెన్న.

'అర్జున్‌రెడ్డి'తో పోలిక ఉండదు

'బాల నటుడిగా చాలా సినిమాలు చేశా. 'మిణుగురులు' చిత్రంలో నా పాత్రకు నంది అవార్డ్ కూడా వచ్చింది. అప్పుడే సినిమాలపై మరింత పాషన్ పెరిగింది' అన్నారు దీపక్ సరోజ్. ఆయన కథానాయకుడిగా యశస్వీ దర్శకత్వంలో రూపొందిన 'సిద్ధార్థ్‌రాయ్' చిత్రం ఈ నెల 23న విడుదలకానుంది. ఈ సందర్భంగా హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నా పాత్ర లాజికల్ ఎక్స్‌ట్రిమిజమ్‌లో ఉంటుంది. ఈ క్యారెక్టర్ కోసం చాలా ప్రిపేర్ అయ్యాను. ఫిలాసఫీ బుక్స్ కూడా చదివాను. సిద్ధార్థ్ రాయ్ ఎంత కంట్రోల్డ్‌గా ఉంటాడో ఒక్కసారిగా అన్‌కంట్రోల్డ్‌గా మారతాడు. సిద్ధార్థ్‌రాయ్ లుక్ 'అర్జున్‌రెడ్డి'లా కనిపిస్తుంది కానీ..ఆ సినిమాతో కథకు ఎలాంటి పోలిక ఉండదు. నటుడిగా నా ప్రతిభను చూపించడానికి ఈ క్యారెక్టర్ ఓ అద్భుతమైన అవకాశంలా ఫీలయ్యాను. తాను నమ్మిన ఫిలాసఫీ కోసం ఎంత దూరమైనా వెళ్లేవాడిగా సిద్ధార్థ్‌రాయ్ పాత్ర ప్రతీ ఒక్కరికి గుర్తుండిపోతుంది. దర్శకుడు యశస్వీ ఇంట్రిస్టింగ్ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమాను తీర్చిదిద్దాడు. త్వరలో రెండు సినిమాలు చేయబోతున్నా. మార్చి, జూన్‌లో అవి మొదలవుతాయి' అన్నారు.

ఆపరేషన్ రుద్రనేత్ర

వెన్నెల కిషోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. కీర్తి కుమార్ దర్శకుడు. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా నటిస్తున్నది. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. మార్చి 1న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ఈ సినిమా థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఒక కన్ను భూగోళం..ఒక కన్ను ఆకాశం..విశ్వాన్ని వెతికేద్దాం పదా..ఓ చక మక మొదలిక..సాహసాల యాత్ర ఆగదిక..ఆపరేషన్ రుద్రనేత్ర' అంటూ ఈ సాగిన ఈ గీతాన్ని రామజోగయ్యశాస్త్రి రచించగా..'జవాన్' ఫేమ్ సంజీత భట్టాచార్య ఆలపించారు. సైమన్ కె కింగ్ స్వరపరిచారు. ఈ సినిమాలో వెన్నెల కిషోర్ సరికొత్త అవతారంలో కనిపిస్తారని, గూఢచారి పాత్రలో ఆయన పండించే వినోదం కడుపుబ్బా నవ్విస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: కషిష్ గ్రోవర్, సంగీతం: సైమన్ కె కింగ్, రచన-దర్శకత్వం: టీజీ కీర్తి కుమార్.

గట్టిగా నమ్మితే ఏదైనా సాధిస్తాం

హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. కల్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హీరో రవితేజ, సుధీర్‌కుమార్ నిర్మించారు. ఈ నెల 23న విడుదలకానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన హర్ష కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని, ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. 'ఈ సినిమా విషయంలో చిరంజీవిగారు ఇచ్చిన సపోర్ట్ మరచిపోలేను. పదేళ్ల క్రితం ఆడియెన్స్ మధ్యలో ఉన్నాను. ఇప్పుడు ఈ స్టేజీ మీద ఉన్నాను. మనం గట్టిగా నమ్మితే ఏదైనా సాధించగలం' అని హర్ష చెముడు అన్నారు. వినోదంతో పాటు చక్కటి సామాజిక సందేశంతో ఆకట్టుకుంటుందని దర్శకుడు కల్యాణ్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

'సుందరం మాస్టర్' ప్రీరిలీజ్ ఈవెంట్ దృశ్యం

'కింగ్ జాకీ క్వీన్' ప్రారంభం

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కింగ్ జాకీ క్వీన్' చిత్రం మంగళవారం ప్రారంభమైంది. కె.కె.దర్శకుడు. ఎస్ ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల క్లాప్‌నిచ్చారు. '1990ల నాటి కథాంశమిది. పీరియాడిక్ క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుంది. 'దసరా' చిత్రంతో దీక్షిత్ శెట్టి తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. ఈ సినిమాలో ఆయన పాత్ర వైవిధ్యంగా ఉంటుంది. 90ల నాటి వాతావరణాన్ని ప్రేక్షకుల కళ్లముందుంచుతూ కొత్త అనుభూతిని అందిస్తుంది' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: నగేష్ బానెల్, సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీకాంత్ రామిశెట్టి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: శేఖర్ యలమంచలి, దర్శకత్వం: కెకె.

వాస్తవాలను తెలిపే యువతరం కథ

మేఘశ్యామ్, రేఖ నిరోష జంటగా రూపొందిన చిత్రం 'వాస్తవం'. జీవన్ బండి దర్శకుడు. ఆదిత్య ముద్గల్ నిర్మాత. ఈ సినిమా టీజర్‌ని హైదరాబాద్‌లో విడుదల చేశారు. 'దర్శకుడు చెప్పిన కథ నచ్చి ఖర్చుకు వెనుకాడకుండా ఇష్టంతో ఈ సినిమా చేశాం. హీరోహీరోయిన్లు మేఘశ్యామ్, రేఖా నిరోషా చాలా బాగా నటించారు. పి.ఆర్.అందించిన సంగీతానికి మంచి స్పందన వస్తున్నది. సినిమా తప్పక విజయం సాధిస్తుందని నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత చెప్పారు. ఈ సినిమాలోని ప్రతి పాత్రా గుర్తుండిపోతుందని, నటీనటులు, సాంకేతికనిపుణులందరూ సహకరించడంవల్లే సినిమా ఇంతబాగా వచ్చిందని, సినిమా తప్పక సక్సెస్ అవుతుందని దర్శకుడు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటించడం పట్ల హీరోహీరోయిన్లు ఆనందం వ్యక్తం చేశారు.

నెంబర్‌వన్ బుల్‌షిట్ గయ్..

'బాబు నెం 1 బుల్‌షిట్ గయ్' చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. 'బేబీ' చిత్ర నిర్మాత ఎస్‌కేఎన్, 'బేబీ' దర్శకుడు సాయిరాజేశ్, ప్రముఖ నిర్మాత వివేక్ కూచిభొట్ల ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. 'పాషన్‌తో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులను ఉత్కంఠకు లోనుచేసే థ్రిల్లర్ డ్రామాగా దర్శకుడు లక్ష్మణవర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఫ్యామిలీతో కూర్చుని చూడదగ్గ యునిక్ కాన్సెప్ట్ ఇది' అని హీరోహీరోయిన్లు అర్జున్ కళ్యాణ్, కుషిత కల్లపు చెప్పారు. నిర్మాత దండు దిలీప్‌కుమార్‌రెడ్డి ఖర్చుకు వెనుకాడకుండా ఇష్టంతో ఈ సినిమాను నిర్మించారని, యూనిట్ మొత్తం మనసుపెట్టి పనిచేశారుగనుకే సినిమా ఇంతబాగా వచ్చిందని దర్శకుడు చెప్పారు. మార్చి 8న ఈ చిత్రం విడుదల కానున్నదని నిర్మాత తెలిపారు. లక్ష్మణ్‌వర్మ, సోనాలి పాణిగ్రహి, మురళీధర్‌గౌడ్ ఇతరపాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: పీఎస్ మణికర్ణన్, సంగీతం: పవన్.